# పనుల్లో వేగం పెంచాలి

⇒ నగర మేయర్ గుండు సుధారాణి



నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా పరిధి 28 వ డివిజన్ రామన్నపేటలో కొనసాగుతున్న అభివృద్ధి పనులతో పాటు డ్రైనేజీల స్థితిగతులను మేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజా రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఏఈ మోజమిల్ తదితరులు పాల్గొన్నారు.

–వరంగల్ వాయిస్, వరంగల్


వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 179


పేజీలు : 08 | వెల: రూ.5/-

సోమవారం

ఏప్రిల్ 14, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



వివరాలు 2లో..



# రోడ్డెక్కిన..జర్నలిస్టులు

- ఇళ్ల కోసం పాత్రికేయుల నిరాహార దీక్ష
- జిల్లా కలెక్టర్ స్పందించాలంటూ విజ్ఞప్తి
- తక్షణమే అర్హులకు కేటాయించాలని డిమాండ్
- నాయకుల మెప్పు కోసం జాప్యం తగదంటూ సూచన
- మద్దతుగా నిలిచిన నేతలు

వరంగల్ తూర్పు జర్నలిస్టులు మరోమారు రోడ్డెక్కారు. దేశాయిపేట లక్ష్మి టౌన్ షిప్ లో తమ కోసమే నిర్మించిన రెండు పడకల గదులను తక్షణమే అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్షకు దిగారు. కూడు కోసం..గూడు కోసం.. జర్నలిస్టుల హక్కుల కోసం చేయి చేయి కలుపుదాం అంటూ యూనియన్లను పక్కనబెట్టి సంఘటితంగా తమ నిరసన గళం వినిపించారు. జర్నలిస్టుల డబుల్ బెడ్ రూం భవంతుల ఎదుటే నిర్వహించిన నిరాహార దీక్షలో తూర్పు జర్నలిస్టులు పెద్దఎత్తున పాల్గొని తమ సంఘీభావం ప్రకటించారు. ఎన్నికలకు ముందే అప్పటి మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా వీటిని లాంఛనంగా ప్రారంభించడంతోపాటు ఐదుగురు జర్నలిస్టులకు ఇళ్లను కేటాయించి తాళం చెవి కూడా అందజేశారు. మూడు రోజులకే ఇచ్చిన తాళం చెవిని కూడా వెనక్కి తీసుకున్నారు. అయినప్పటికీ ఎన్నికల ప్రచారంలో ఈ ఇళ్లను ప్రచార అస్త్రాలుగా వాడుకున్నారు. తర్వాత ఏమైందో కాని జర్నలిస్టులను పూర్తిగా విస్మరించడంతో డబుల్ బెడ్ రూం ఇళ్ల కథ కంచికి చేరింది. ప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అర్హులకు న్యాయం చేయాలని జర్నలిస్టులు కోరుతున్నారు. - వరంగల్ వాయిస్ ప్రతినిధి



8లో..

# సమసమాజ స్వాప్నికుడు బీఆర్ అంబేద్కర్

■ రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు ■ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి



## కమిషనర్ ఆకస్మిక తనిఖీ

కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా రికార్డులను ఆమె తనిఖీ చేశారు.

–వరంగల్ వాయిస్, కాశీబుగ్గ


# మ్యాన్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్..

# గడదాసు మణికంఠ



- మార్షల్ ఆర్ట్స్ లో ప్రపంచ స్థాయి గుర్తింపు
- గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో చోటు
- మణి మార్షల్ ఆర్ట్స్ పేరిట అకాడమీ స్థాపన
- వేల మంది విద్యార్థులకు శిక్షణ
- వరించిన అవార్డులు, రివార్డులు

7లో..





# రోడ్డెక్కిన.. జర్నలిస్టులు

- ఇళ్ల కోసం పాత్రికేయుల నిరాహార దీక్ష
- జిల్లా కలెక్టర్ స్పందించాలంటూ విజ్ఞప్తి
- తక్షణమే అర్హులకు కేటాయించాలని డిమాండ్
- నాయకుల మెప్పు కోసం జాప్యం తగదంటూ సూచన
- మద్దతుగా నిలిచిన నేతలు

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** ఎంతో కాలంగా రెండు పడక గదుల ఇళ్ల కోసం ఎదురు చూసిన జర్నలిస్టులకు నిరాశే మిగిలింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే తూర్పు పరిధిలోని అర్హులందరికీ కేటాయిస్తున్నట్లు బిల్డప్ ఇచ్చి తర్వాత తుస్సుమనిపించారు. అప్పటి మంత్రి కేటీఆర్ తో ప్రారంభోత్సవం చేయించడంతోపాటు కొందరి ఇళ్లను కేటాయించిన అధికారులు, నాయకులు ఆ తర్వాత చేతులెత్తేశారు. అయితే నాయకుల మెప్పుకోసం ఇళ్ల కేటాయింపులో జాప్యం తగదంటూ సూచించారు. జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షకు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ మద్ధతుగా నిలిచారు. పాత్రికేయులతోపాటు వారు కూడా కొద్ది సేపు దీక్షలో పాల్గొన్నారు. తూర్పు జర్నలిస్టులకు వెంటనే డబుల్ బెడ్ రూంలు కేటాయించాలని కోరారు. అయితే నిర్వహణ లేకపోవడంతో రెండు పడక గదుల ఇండ్లు పోకిరీలు, మందుబాబులకు అడ్డాగా మారాయి. అందులో ఉన్న ఫర్నీచర్ ధ్వంసం చేయడంతో పాటు కిటికీలు, తలుపులు ఎత్తుకుపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అర్హులకు న్యాయం చేయాలని జర్నలిస్టులు కోరుతున్నారు.



### బీజేపీ మద్దతు..

వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని జర్నలిస్టులకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ కోరారు. జర్నలిస్టులకు మద్దతు తెలిపిన ఆయన కొద్ది సేపు పాత్రికేయులతో కలిసి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులపై పక్షపాత వైఖరి సరైనది కాదన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అవసరమైతే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.

### నన్నపునేని మద్దతు..

వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు డబుల్ బెడ్ రూమ్ ల కోసం నిరాహార దీక్ష చేపడుతున్న క్రమంలో మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మద్దతు ప్రకటించారు. దీక్షలు చేస్తున్న పాత్రికేయులకు పూల దండలు వేసి సంఘీభావం తెలిపారు. జర్నలిస్టులకోసమే ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చు డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం పూర్తి చేస్తే వాటిని అర్హులకు పంచలేని స్థితిలో ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. జర్నలిస్టులను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. జర్నలిస్టులకోసం కట్టిన వాటిని దుర్వినియోగం చేస్తే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానంటూ ఆయన హెచ్చరించారు.



### కేజేహెచ్ఎస్ మద్దతు..

తూర్పు జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షలకు కాకతీయ జర్నలిస్ట్ హౌసింగ్ కోపరేటివ్ సొసైటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కేజేహెచ్ఎస్ అధ్యక్షుడు ఎం.రాజేంద్రప్రసాద్, కార్యదర్శి సీహెచ్ సోమనర్సయ్య, పూర్ణచందర్ దీక్ష శిబిరాన్ని సందర్శించి దీక్షలో కూర్చున్న జర్నలిస్టులకు పూలమాలలు వేసి మద్దతు ప్రకటించారు. అనంతరం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ తో మూడు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన కాకతీయ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి 2009 లో కేటాయించిన స్థలం పొందేందుకు 15 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని చెప్పారు. వరంగల్ తూర్పు జర్నలిస్టులకు దేశాయిపేట డబుల్ బెడ్ గృహాలు కేటాయించాలన్న న్యాయమైన డిమాండ్ నెరవేరెందుకు కేజేహెచ్ఎస్ సహకారం అందజేస్తుందని చెప్పారు.



# రంయ్యాలకు ఉత్తమ వ్యాఖ్యాత అవార్డు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ నగరానికి చెందిన ప్రముఖ వ్యాఖ్యాత, గాయకులు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రంయ్యాల శ్రీధరాచార్యులను ఉత్తమ వ్యాఖ్యాత అవార్డు వరించింది. జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ సంస్థ ఉగాది, మహనీయుల అవార్డు సెర్మని-2025, విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు సెర్మని సందర్భముగా, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ వ్యాఖ్యాత అవార్డు ఇచ్చి ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిప్యూటీ చైర్మన్ తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ డాక్టర్ బండా ప్రకాష్ ,తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెల, తెలంగాణ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ లయన్ ప్రతాని రామకృష్ణ గౌడ్, ప్రముఖ జ్యోతిష్య సంఖ్య శాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ, సినీ నటులు దొరై స్వామి రాజు, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జి.అంజలి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలోనే కాకుండ, కర్ణాటక రాష్ట్రం, మహారాష్ట్ర ముంబాయి, న్యూఢిల్లీలో వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారిని పలు అవార్డులతో సత్కరించారు. అతిథులు జీసీఎస్ వల్లూరి, పౌండేషన్ చైర్మన్ శ్రీనివాస రాజు, మహిళ అధ్యక్షురాలు కె.క్రిష్ణావేణి చేస్తున్న సేవలను అభినందించారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా కె.క్రిష్ణ వేణి, రంయ్యాల శ్రీధరాచార్యులు వ్యవహరించారు. చిన్నారి పర్ణిక చేసిన శాస్త్రీయ నృత్యాలు, శ్రీధరాచార్యులు, శోభ, క్రిష్ణవేణి పాడిన పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



# గురువులకు సన్మానం

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ప్రాథమిక స్థాయలో విద్యాభ్యాసం చేసిన చిన్ననాటి గురువులు సదా స్మరణీయులని, ఏమి ఇచ్చిన వారి రుణం తీర్చుకోలేమని భద్రకాళి ఆలయ చైర్మన్ బి.శేషగిరిరావు అన్నారు. వరంగల్‌లోని కెమిస్ట్ భవన్‌లో సోమవారం నేత్రపర్వంగా 1973-74 పదో తరగతి బ్యాచ్ ఆర్య బాలుర ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. రామన్న బడిగా ప్రముఖంగా పేరున్న ఈ పాఠశాల గురువులు నేర్పిన సంస్కారమే తనను ఉన్నతుడిగా తీర్చి దిద్దిందని ఆయన పేర్కొన్నారు. తమ బ్యాచ్ కు పాఠాలు బోధించిన వెంకన్న, మల్లయ్య, సుశీల, శివానందంలు, ప్రిన్సిపాల్ గుజ్జారి రామన్న మార్గదర్శనం అపూర్వమణి కొనియాడారు. ఆ బ్యాచ్ విద్యార్థి పుల్లూరు సుధాకర్ సంయోజకులుగా వ్యవహోరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గా రాయభారపు సుదర్శన్ (పంతులు) వ్యవహోరించారు. కేయూ రిజిస్ట్రార్ గా పదవీవిరమణ చేసిన మామిడాల సుధాకర్, కె.అశోక్ కుమార్, జి.సురేశ్ బాబు, సఖినాల శ్యామ్, డి.భూనాథం, నాగబండి ఉపేందర్, తౌనుపునూరి నారాయణరావు, బి.కృష్ణ మూర్తి, చిట్టిమల్ల శరత్, తదితర 36 మంది విద్యార్థులు తమ జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. ఆ రోజుల్లో తమకి పాఠాలు భోధించిన పాపిరెడ్డి, ప్రభాకర్ రావు, దుర్గాప్రసాద్, సుశీల,తారబాయి, శివానందం, వెంకన్న, శ్యామ్ సుందర్, నరేందర్ తధితర ఉపాధ్యాయులను పాలక మండలి చైర్మన్ గుజ్జారి రమేష్‌లను ఘనంగా సత్కరించారు. భవిష్యతులో మరిన్ని కార్యక్రమాలు చెయ్యాలంటూ తీర్మాణం చేశారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
సోమవారం, ఏప్రిల్ 14, 2025

# అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**▪ టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అశోక్**




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ సమాజంలోని దురాచారాలపై మూడాచారాలపై, అస్పృశ్యతలపై అంబేద్కర్ అలుపులేని పోరాటం చేశారని, సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. అలాగే ఉస్మానియా విద్యార్థి కెరటం, విప్లవ యోధుడు కామ్రేడ్ జార్జిరెడ్డి మతోన్మాద శక్తులపై పోరాడుతూ అసువులు బాసారని ఈరోజు వారి వర్ధంతి సందర్భంగా వారి ఆశయాలను కొనసాగిస్తామని తెలుపుతూ వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యు.అశోక్, ప్రధాన కార్యదర్శి ఈ.వీరస్వామి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి కె.భోగేశ్వర్, పూర్వ జిల్లా అధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ప్రసాద్, ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు అజయ్ బాబు, మండల నాయకులు కృష్ణ, నాగేశ్వరరావు, హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మనుషుల్ని మనుషులుగా చూడని ఈ దేశంలో మనుషులంతా సమానమేనని, తాను రచించిన రాజ్యాంగం ద్వారా నిరూపించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవి కృష్ణ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడిమల్ల యాదవ్, బచ్చు ఆనందం, భీమగాని యాదగిరి, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మేలా శోభారాణి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కాసాగోని అశోక్, జనగాం శ్రీనివాస్, వల్లాల జగన్, తంగళ్ల పెల్లి రమేష్, ప్రమోద, అరుణ, మానస తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎన్పీడీసీఎల్‌లో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నేడు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి విచ్చేసి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం కంపెనీ అధ్యక్షుడు ఏ.ఆనందం, కార్యదర్శి ఎన్.కుమార స్వామి ఆధ్వర్యంలో చేపట్టిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదానంలో దాదాపు 200 మంది ఉద్యోగులు పాల్గొని అందులో 150 మంది ఉద్యోగులు తమ రక్తాన్ని ఇచ్చారు. తదనంతరం సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ..... సమాజంలో అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, వి.తిరుపతి రెడ్డి, సీజీఆర్ఫ్ నిజామాబాద్ చైర్ పర్సన్ ఇ.నారాయణ, హనుమకొండ ఎస్ఈ పి.మధుసూదన్ రావు, డీఈలు సామ్య నాయక్, విజేయేందర్ రెడ్డి, సాంబరెడ్డి, మల్లికార్జున్, భిక్షపతి, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం కంపెనీ ఫైనాన్స్ సెక్రటరీ నర్సింహా రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు చొక్కారావు, కార్యదర్శి మొగిలయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షులు రవిష్, కార్యదర్శి సురేందర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రామచంద్రం, కార్యదర్శి ప్రేమకుమార్, వివిధ జిల్లాల, డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి బీఆర్ అంబేద్కర్



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణ కేంద్రంలోని రాజుపేట యందు అంబేద్కర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన డా బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహోన్నతుడు బాబాసాహెబ్ అని కొనియాడారు. అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని, చిన్నతనం నుంచి అనేక అవరోధాలను ఎదుర్కొని పట్టుదలతో ఉన్నత విద్యలను అభ్యసించి దేశానికి మార్గదర్శనం చేశారని అన్నారు.

## రాజ్యాంగ హక్కులను హరిస్తున్న పాలకులు

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హరించి వేస్తున్నదని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్.అశోక్ స్టాలిన్, నాయకులు వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, ఏదునూరి వెంకట్రాజం, మాలోతు శంకర్, కండె నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని నాగారం గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.సిరంగి సంతోష్ కుమార్, పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ మార్తా రాజ భద్రయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ బాబు యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు, ఈ కార్యక్రమ కన్వీనర్ కొమ్మిడి మహేందర్ రెడ్డి, కార్యక్రమ కో కన్వీనర్లు దుమల నగేష్, కునూరు విరస్వామి, జనరల్ సెక్రటరీ జంగిలి రాజేందర్ రావు, కోశాధికారి ఎదునూరి లింగయ్య, సీనియర్ నాయకులు గుండబోయిన నర్సయ్య, పుచ్చకాయల మల్లారెడ్డి, బీజేవైఎం నాయకులు సాయి కుమార్, బూత్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, భిక్షపతి, గొట్టే మొగిలి, పైడిపెల్లి మాజీ సర్పంచ్ సురేష్, పోచారం బూత్ అధ్యక్షులు గంపలపెళ్ళి రాజు, లక్ష్మీపురం బూత్ అధ్యక్షులు సంపత్, పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో పోరాడాలి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకై బహుజన రాజ్యాధికారం కోసం పోరాడేందుకు ప్రతినబూనాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు వలబోజు వెంకన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని వరంగల్ కాశిబుగ్గ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వలబోజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు పరికరాల రమేష్, మండల కార్యదర్శి మేడిది అశోక్, నోముల ప్రతీప్, మల్లారెడ్డి, పి.రాజేష్, ఎస్. కె హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిచెర్లలో..




**వరంగల్ వాయిస్, మొగిలిచెర్ల :** గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచెర్లలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ల్యాదల్ల ప్రభాకర్ అధ్యక్షతన భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్ మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బిల్లా రమేష్, ఓబీసీ మోర్చ జిల్లా కార్యదర్శి ఆడెపు రమేష్, 15వ డివిజన్ నాయకులు లెంకలపెల్లి స్వామి, కునమల్ల రవి, రాదారపు మల్లికార్జున్, పాలకుర్తి రాజేష్ గౌడ్, గుండబోయిన రంజిత్, జెళ్ల నాగరాజు, పిల్లల రవీందర్ గౌడ్, బందెల రేణుకా, మంద కొర్నెల్, నరెడ్ల రాములు, కందుల రవి వర్మ, ల్యాదల్ల సంధ్య, కొట్టే భవాని, గబ్బెట శ్రీనివాస్, బండారి కుమారస్వామి, పోలింగ్ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జిలు, కార్యకర్తలు, సానుభూతి పరులు తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ డివిజన్ చౌరస్తా సెక్షన్‌లో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** టౌన్ డివిజన్ చౌరస్తా సెక్షన్ లో జరిగిన మీటింగ్ లో ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. సిబ్బంది ఫీల్డులో భద్రతా సూత్రాలను, ప్రమాణాలను, పరికరాలను పాటిస్తామని సెక్షన్ సిబ్బందితో ఏఈ రాంబాబు, ఫోర్ మెన్ విజయ్ పాల్ రెడ్డి, పెప్ టాక్ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. సీఎండీ ఆదేశానుసరంగా ఇలా పెప్ టాక్ నిర్వహిస్తున్నామని సిబ్బంది భద్రతకు భద్రతా పరికరాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వేసవి కాలం కనుక రాబోవు గాలి వానలలో చెట్ల కొమ్మల వలన విద్యుత్ సమస్యలు రాకుండా చెట్ల కొమ్మలను మాత్రమే కొట్టడం జరుగుతుందని, ఉదయం కొంత సమయం విద్యుత్ సరఫరా నిలుస్తోందన్నారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
సోమవారం, ఏప్రిల్ 14, 2025

# పేదవాడి గొంతుక బీఆర్ అంబేద్కర్

## ◆ ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి. ఉదయం కోర్టు సెంటర్లో ఉన్న బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూలు కులాలు, ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, విశిష్ట అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి గద్దె రామనరసయ్య, మెరుగు రవీందర్ గౌడ్ బృందాలు బహుజన, అంబేద్కర్ పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, ఎస్ డబ్ల్యు ఓ శివ భాస్కర్, డీఎస్పీ తిరుపతిరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, కామా సంజీవరావు, పిల్లి సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పరికి పండ్ల అశోక్, గుగ్గిళ్ల పీరయ్య, కొండ్ర ఎల్లయ్య, తప్పెట్ల వీరన్న, సామేలు, దుడ్డేల రామ్మూర్తి, ఇనుగుర్తి సుధాకర్, పొన్నాల యుగేందర్, రామకృష్ణ, మంద శశి, బొడ్డుపెల్లి ఉపేందర్, మందుల రఘు, పడిశాల వెంకన్న, చిరంజీవి, పట్ల మధు, సోమారపు వీరస్వామి, ఆంగోతు చందూలాల్, బోడ లక్ష్మణ్ నాయక్, రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, బానోతు హుస్సేన్ నాయక్, నాసర్, బీమానాయక్, చిత్తాల సోమన్న, విజయలక్ష్మి, మీసాల సురేష్, చిట్టిమల్ల మహేష్, సురేష్, డాక్టర్ వివేక్, సీహెచ్ రాధా, పులి శ్రీను, మందుల మహేందర్, మునిగంటి వెంకన్న, కుర్ర మహేష్, యశోద భాస్కర్, మదన్ గోపాల్ లోయ, జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారతరత్న అవార్డు గ్రహీత అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వరంగల్ జిల్లా, చింతల్ లోని 36వ డివిజన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ, వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్ మాట్లాడుతూ ఈ దేశ రాజ్యాంగ నిర్మాణంలో, చట్టాల అమలులో అంబేత్కర్ పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి గణేష్, విజయ్, కుమ్మరి రజినీకాంత్, పతి జంపయ్య, మునుపటి ఎల్లయ్య, మునుపటి నవీన్, క్రాంతి కుమార్, ఈదూల కుమార్, ఈదూల సందీప్, బతుల రమేష్, బతుల భాగ్య, రజియా సుల్తానా, అనదాసు విజయ, డివిజన్ బీజేపీ నాయకులు దుస్స శ్రీధర్, బంక రాజకుమార్, ఆకారపు శేఖర్, సిద్ధ రాజ్, జోగు మధు, జోగు రాజేంద్రప్రసాద్, శాఖమూరి నవీన్, బోయిని భాను ప్రసాద్, జీడబ్ల్యూఎంసీ జవాన్లు, కార్మిక మిత్రులు పాల్గొనారు.

## మరుపల్ల రవి ఆధ్వర్యంలో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మన భారతదేశానికి రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతోనే నేడు రాష్ట్రాలు దేశం ముందుకు పోతుందని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉర్సు సీఆర్సీ భవన్ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు వేల్పుగొండ నర్సింగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మరుపల్ల రవి అంబేద్కర్ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించి ప్రజలకు పండ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్, కార్యదర్శి వనం కుమార్, ఎస్సీ సెల్ నాయకులు వేల్పుగొండ నర్సింగ్, బూత్ కన్వీనర్లు మరుపల్ల గౌతం, శెట్టి మోహన్, గజ్జి సాంబయ్య, టం టం నరసింహ, కుండే రాజు, చీర రమేష్, కుండే సదానందం, నామాల రాజు, చీర రాజమౌళి, నామాల అరవిందు, మైదం బంటి, మెరుగు రమేష్, ఎండీ గౌస్, మహిళా నాయకురాలు కొలుపుల చంద్రకళ, ఎండీ వహీదా, గుళ్లపల్లి కర్ణ, పుట్టబత్తుల స్రవంతి, ఆవునూరి సునీతలు ఉన్నారు.

## చిట్యాల మండల కేంద్రంలో..



**వరంగల్ వాయిస్, చిట్యాల :** అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జయశంకర్ జిల్లా భూపాలపల్లి చిట్యాల మండల కేంద్రంలో త్రీ రస్తా ( మూడు దారుల ) కూడలిలో అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు జెన్నే యుగేందర్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి. జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, బీజేపీ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, మండల అధ్యక్షులు అల్లం రవీందర్, రక్షణ శాఖ నుండి ఎస్ఐ శ్రావణ్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చెక్క నరసయ్య, తీగల జగ్గయ్య, గుండా సురేష్, గజనాల రవీందర్, కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, కొత్తూరి రాజిరెడ్డి, పిట్ట సురేష్, మీనవంక శ్రీదేవి, రక్షణ సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తిగా రాజ్యాధికారాన్ని సాధిద్దాం

### మంద కుమార్ మాదిగ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక పరివర్తకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తెలంగాణలో బహుజన రాజ్యాధికారాన్ని సాధిద్దామని మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మందకుమార్ మాదిగ పూలుపునిచ్చారు. సోమవారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్ లో జరిగిన 134వ జయంతి వేడుకలలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘమైన పోరాటం జరిగిందని ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం నేడు ఎస్సీ వర్గీకరణ చేసిందని, ప్రభుత్వంతో పాటు సహకరించిన వివిధ రాజకీయ పక్షాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు మాదాసి సురేష్, చుంచు రాజేందర్, పుట్ట రవి మాదిగ,గద్దల సుకుమార్, పొన్నాల సురేందర్, మంద సంపత్, మంద మల్లేశం, సింగారపు రవి ప్రసాద్, మంద వీరస్వామి, అంకేశ్వరపు రామచంద్రరావు, గాండ్ల స్రవంతి, మేకల అనిత, బొర్ర సంపూర్ణ, కూనమల్ల అనిత పాల్గొన్నారు.

## శాయంపేట పీహెచ్‌సీలో..



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాబాసాహెబ్, రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ సామాజిక సేవ సమితి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పేషంట్లకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సామాజిక సేవ సమితి అధ్యక్షులు గజ్జి సదయ్య, సభ్యులు వైద్యుల తిరుపతిరెడ్డి, తుడుం శంకర్, వైద్యుల నాగిరెడ్డి, మమ్మద్ వలి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాయి కృష్ణ,వైద్య బృందం పాల్గొన్నారు.

## రఘునాథపల్లిలో..



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండల కేంద్రంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక రంగాల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య జనగామ జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య ఆధ్వర్యంలో బడుగు బలహీన ఆశాజ్యోతి రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు పూలమాలవేసి జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నాగిళ్ల రాజు, ఇల్లెందుల భిక్షపతి, జనగామ జిల్లా కార్యదర్శి కుంటి భీమయ్య, తిప్పారపు ఉప్పలయ్య, జనగామ టౌన్ అధ్యక్షులు ఎండీ షరీఫ్, ఉపాధ్యక్షులు తిప్పారపు రామచందర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

## ■ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**వరంగల్ వాయిస్, జనగామ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. సోమవారం బస్టాండ్ సెంటర్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జనగామ శాసనసభ్యుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ నితిన్ చేతన్, ఆర్డీఓ గోపిరామ్ ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరామ్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి డాక్టర్ విక్రమ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవి లత, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రభాకర్, దూసరి ధనలక్ష్మి, బానోతు ధర్మభిక్షం, ప్రధాన కార్యదర్శి కన్నారపు శివ శంకర్, బొట్ల శేఖర్, గద్దల కిషోర్, గద్ద సాయికుమార్, ఉత్సవ కార్యదర్శి గజ్వేల్లి ప్రతాప్, పాలమాకుల జితేందర్, పత్రి నరసయ్య, వాంకుడోత్ అనిత, బక్క శ్రీను, కోశాధికారి సుద్దాల కుమార్ స్వామి, సహాయ కోశాధికారి, బత్తిని యాదయ్య సమన్వయ కమిటీ డాక్టరు పి సుగుణాకర్ రాజు, డాక్టర్ సీహెచ్ రాజమౌళి, పసుల పటేల్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ లింగమూర్తి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డాక్టర్ వంశీ, డాక్టర్ బాలాజీ, డాక్టర్ కరుణాకర్ రాజు, నీర్మల రాములు, గిరిమల్లె రాజు, బోట్ల నర్సింగరావు, డాక్టర్ ప్రీతి దయాల్, గద్దల నరసింగరావు , గదపాక రామ్ చందర్, మల్లిగారి రాజు, మల్లి మధు, నక్క సురేష్, జోగు ప్రకాష్, రాగల్ల ఉపేందర్, పైసా రాజశేఖర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గిరిమల్ల రాజు, ఉపాధ్యక్షుడు బొట్ల రమేష్, బొల్లపల్లి శ్రీనివాస్, ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జనగామ జిల్లా అధ్యక్షుడు పులి శేఖర్, ప్రతినిధులు, నాయకులు, పోలీస్ అధికారులు, టి.ఎస్.ఎస్.కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

సోమవారం, ఏప్రిల్ 14, 2025

# సమాన హక్కుల శబ్దం.. రాజ్యాధికార యుద్ధం అంబేద్కర్

**➲ భారత రత్నకు బహుముఖ నివాళి**



**వరంగల్ వాయిస్, నడికూడ :** ఆధునిక భారత నిర్మాత, బహుజనుల తలరాతను మార్చిన విధాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. నడికూడ మండల కేంద్రం, రాయపర్తి గ్రామంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎరుకల దివాకర్, మేకల రాజ వీరు, గోగుల రాజిరెడ్డి, రవీందర్ యాదవ్, దండు సురేష్, అల్లం వజ్రం, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు, బీఆర్ఎస్వీ నాయకులు వెంకటేష్ నివాళులర్పించారు. ముస్త్యాలపల్లి గ్రామంలో మాల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మాల సంఘం అధ్యక్షుడు బందెల నాగరాజు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కరణలో కీలక వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బందేల దామోదర్, ప్రశాంత్, మేకమల్ల ప్రశాంత్, పైతర శ్రీనివాస్, పొన్నగంటి బాలకృష్ణ, నార్ల కిరణ్, బందేల రాజకుమార్, గూడెం ప్రకాష్, మేక మల్ల రాజ్ కుమార్, పసుల సిద్ధార్థ, బందెల పూర్ణచందర్, రాహుల్, విష్ణువర్ధన్, శివ, స్వామి, మేక మల్ల నరసింహ రాములు, కృష్ణమూర్తి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కుస్రు పాషా, రాష్ట్ర ఫైనాన్సు కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, బెల్లయ్య నాయక్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూచన రవళి, ఈవీ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం కార్యాలయంలో..



**వరంగల్ వాయిస్, జనగామ :** జనగామ పట్టణ సీపీఎం కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ –సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి హాజరయ్యారు. అనంతరం సీపీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ప్రపంచ గర్వించదగ్గ విజ్ఞాని మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బూడిది ప్రశాంత్, పాము శ్రీకాంత్, బండ సౌందర్య, కార్యదర్శులు భూనాద్రి వెంకటేష్, గంగరబోయిన మల్లేష్, రాజ్ కొండ వరలక్ష్మి, సిద్ధిరాల ఉపేందర్, మాదాసి సుధాకర్, మతం సాయి ప్రసాద్, కోయల్ కార్ సాయి ప్రకాష్, గట్టయ్య, నాగరాజు, గుంటుపల్లి సబిత తదితరులు పాల్గొన్నారు.

## కాశిబుగ్గ చౌరస్తాలో..



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ చౌరస్తాలో బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా 19వ డివిజన్ చిలువేరు పవన్ ఆధ్వర్యంలో కాశిబుగ్గ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ విచ్చేసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 20వ మాజీ కార్పొరేటర్ భయ్యా స్వామి, పుల్ల రమేష్, బానోతు కిరణ్ నాయక్, చెన్నూరు కిషోర్, కలివేలు శేషు, చంద్రమౌళి, రంగు శ్రీధర్, వేముల సాయి, చింతల మధుకర్, సాయి, ఎండీ రషీద్, వంశీకృష్ణ 19వ డివిజన్ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రచనలో అంబేద్కర్ దార్శనికత



**వరంగల్ వాయిస్, సంగారెడ్డి :** అంబేద్కర్ జయంతి సందర్భంగా నేడు రామచంద్రపురం పట్టణంలోని జాతీయ రహదారి పక్కన గల అంబేద్కర్ విగ్రహానికి అనుబంధ కార్మిక సంఘం ఏఐటీయూసీ సంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో నేడు ఘనంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నీరుడి సాయిలు బోయిని ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించడంలో విశేషమైన కృషి చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దార్శనికత వల్ల నేడు భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి వెంకటరాజం, పిల్లి శ్రీకాంత్, బీహెచ్ఈఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్, రమణారెడ్డి, సీహెచ్ రాజు, సత్యనారాయణ, యాదగిరి, శంకర్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సోమవారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని దళిత ప్రభుత్వేతర సంస్థ అధ్యక్షులు, గిరిజన, వెనుకబడిన తరగతుల, నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్నిప్రారంభించారు. ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, తేజావత్ బెల్లయ్య నాయక్, మంద కుమార్ మాదిగ, బైరబోయిన జయాకర్, ఈవీ. శ్రీనివాస్ రావు, దళిత ప్రభుత్వేతర సంస్థ అధ్యక్షులు, గిరిజన, వెనుకబడిన తరగతుల, నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



**వరంగల్ వాయిస్, శాయంపేట :**డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వంగల నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, సుమన్, పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి మాజీ వైస్ ఎంపీపీ వంగల నారాయణరెడ్డి దుస్తులను అందజేశారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి



**వరంగల్ వాయిస్, హను మకొండ :** రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం అంబేద్కర్ జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెడితే.. మానవుడే మహనీయుడవుతాడు.. ఇదే బీఆర్ అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం అని అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కే.ఆర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను కలెక్టరేట్ లోని టీఎన్జీవో భవన్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు ఆకుల రాజేందర్, టీఎన్జీవో సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ కు నివాళులర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, గౌరవాధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర సంఘ సభ్యులు లక్ష్మీప్రసాద్, జిల్లా సభ్యులు చీకటి శ్రీనివాస్, సలీం, రాజమౌళి సురేష్ కేంద్ర సంఘ సభ్యులు లక్ష్మీప్రసాద్, రాజేష్ ఖన్నా, లక్ష్మణరావు, రామాంజనేయులు, ప్రణయ్, రమేష్, శ్రీనివాస్ తదితరులు అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పరిపాలన విభాగం భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్ కు నివాళులర్పించిన వారిలో పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి, ఏఆర్ అదనపు డీసీపీ సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది అంబేడ్కర్ కు ఘనంగా నివాళులర్పించారు.

## జీటీఏ ఆధ్వర్యంలో..




**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ బీంరావ్ రాంజీ అంబేద్కర్ కు ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం(జీటీఏ) ఉమ్మడి వరంగల్ జిల్లా పక్షాన ఉమ్మడి జిల్లా బాధ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గుజ్జ వెంకటేశం, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్, ఇతర బాధ్యులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, నడికూడ/ పరకాల :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరలు పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం నడికూడ మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర గ్రామైక్య ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. అలాగే మండలంలో నాగారం గ్రామంలో డీఆర్డీఏ, ఎస్ఈఆర్పీ పౌర సరఫరాల శాఖ, ప్రగతి గ్రామ సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపీ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి, ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. దీనివల్ల 500 రూపాయల బోనస్ రైతులకు చేకూరుతుందన్నారు. రైతుల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మద్దతు ధర క్వింటాలుకు 'ఏ' గ్రేడ్ రకం రూ.2320.సాధారణ రకానికి ధర 2300. ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ గుండాల నాగరాజు, ఎంపీడీవో విమల, ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, ఏవో జైసింగ్, పీడీ. శ్రీనివాస్, డీపీఎం ప్రకాష్, ఏపీఎం రమాదేవి, మహిళా సమైక్య సభ్యులు వీవోఏ గోనెల కవిత, జంగిలి శిరీష, చెన్నబోయిన పవిత్ర, దుండి స్రవంతి, కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహల్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్ల నవీన్, సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం మల్లారెడ్డి, పెద్దబోయిన రవీందర్ యాదవ్, పాడి ప్రతాప్ రెడ్డి, కోడెపాక కరుణాకర్, హమాలీలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం గడువు పొడిగింపు

## ఏఎంసీ చైర్ పర్సన్ స్వప్న-సదానందం



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతి యువకుల ఉపాధి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం బ్యాంకు లోన్స్ గడవు ఈనెల 14 నుంచి 24 వరకు పొడిగింపును నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో నడవాలని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. సోమవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ మంత్రి వర్గం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యువతి యువకులను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాజీవ్ యువ వికాసం పథకం కోసం తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో 6000 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు.

# భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్



**వరంగల్ వాయిస్, శాయంపేట :** ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన డా బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సోమవారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శాయంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బస్టాండ్ నుంచి జై భీమ్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ రైతు వేదిక వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్, దళిత సంఘం నాయకుడు దుబ్బాసి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహోన్నతుడు బాబాసాహెబ్ అని కొనియాడారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, అధికార ప్రతినిధి చిందం రవి, మాజీ జడ్పీటీసీ చల్లా చక్రపాణి, చిట్టి రాజిరెడ్డి, అబ్బు ప్రకాష్ రెడ్డి, రేణిగుంట్ల సదయ్య, మసకసదయ్య కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో దశ-దిశ మీటింగ్



**వరంగల్ వాయిస్, పరకాల :** హైదరాబాదులోని జలవిహార్ లో జరిగిన మున్నూరు కాపు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన దశ-దిశ సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య, గైనేని రాజన్, పరకాల నియోజకవర్గం కన్వీనర్ బొజ్జం (క్రాంతి) రమేష్, మాదారం పీఏసీఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, నడికూడ మండల అధ్యక్షులు మందోటి మహేందర్, దామెర మండల అధ్యక్షులు కోసనం సత్యనారాయణ, సంగెం మండల అధ్యక్షులు గజ్జల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కేఎంసీకి ఆరు మాసాల మృత పిండం అందజేత




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్, రైల్వే గేట్ కేవీఎన్ రెసిడెన్సీ నివాసి వజినపెల్లి భావన తన గర్భంలో పెరుగుతున్న ఆరు నెలల పిండంలో ప్రమాదమైన వ్యాధిని గుర్తించిన వైద్యులు తల్లికి అపాయం జరుగుతుందని గుర్తించి, పిండాన్ని తొలగించారు. తల్లి దండ్రులు 'సమాజ హితం కోరి' కేఎంసీకి వైద్య విద్యకు దానం చేయడానికి ముందుకు రాగా 'తెలంగాణ నేత్ర, అవయవ ,శరీర దాతల అసోసియేషన్'వరంగల్ ఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి ఆదేశంతో అనాటమీకి పిండాన్ని అప్పగించారు. సిబ్బంది ప్రేమకుమార్, యాదగిరి, ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ మృత పిండం భావి వైద్యులకు, గైనిక్ వైద్య విద్యకు, శాస్త్ర పరిశోధనకు తోడ్పాడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అసోసియేషన్ ప్రతినిధులు పిండ దానం చేసిన దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. కుటుంబ సభ్యులు తండ్రి వాజీనపెల్లి తేజ, ఉమామహేశ్వర్, ఉమాదేవి, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునిగాల పద్మ, వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు కె.మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఏ.రాజేంద్ర ప్రసాద్, టి.జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, విజయకుమారి, కుసుమ కవిత పాల్గొన్నారు.

# ఏఎంసీ చైర్ పర్సన్ కు సన్మానం



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** వ్యవసాయ మార్కెట్ స్థాపించినప్పటి నుంచి 70 సంవత్సరాలు చరిత్రలోనే ఉత్తర తెలంగాణలోని అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ అయినా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా తొలిసారిగా మాదిగ జాతికి చెందిన పుల్లూరి స్వప్న సదానందంను ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా అవకాశం కల్పించడం పట్ల దళిత సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు గాజుల శ్రీనివాస్, వెంకటేశ్వర్లపల్లి మాజీ సర్పంచ్ బోయిని రాజ్ కుమార్, అంబాల రాజు, వాన రాశి జాన్, బత్తుల వెంకటస్వామి, కల్లెపెల్లి జంపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సభ వాల్ పోస్టర్ విడుదల



**వరంగల్ వాయిస్, చిట్యాల :** మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో చలో వరంగల్ (ఎల్కతుర్తి) భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్లను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మడికొండ రవీందర్రావు, ఏరుకొండ రాజేందర్, మండల నాయకులు బైరం భద్రయ్య, పాండ్రాల వీరస్వామి, దామెర రాజు, మేడిపల్లి శ్రీనివాస్, వల్లకొండ లింగారెడ్డి, చిదిరాల సరోజన, వీణవంక శ్రీదేవి, ముల్కోజు ప్రవీణ్, సిద్ధోజు శ్రీకాంత్ చారి, కైరిక రాజు, గుండు నగేష్, కట్కూరి రాజేందర్ కుమార్ (గని) తదితరులు పాల్గొన్నారు.

# బాటసారులకు మజ్జిగ పంపిణీ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** లక్ష్మీగణపతి సహకార పరపతి సంఘం చలివేంద్రంలో 11వరోజు వేముల కనకయ్య జ్ఞాపకార్థం వారి సతీమణి కళావతి, కుమారుడు వేముల నాగరాజు-రమాదేవి దంపతులచే మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘము అధ్యక్షుడు వంగరి రాంప్రసాద్, కోశాధికారి దుస్సా కృష్ణ, ఉపాధ్యక్షులు దాసి శివకృష్ణ, మండల చంద్రశేఖర్, వంగరి రవి, ములుక సురేష్, పసునూటి శ్రీకాంత్, క్యాతం శ్రీనివాస్, కానిగంటి పవన్, బండారి రాజేశ్వరరావు, బండారి లక్ష్మణ్, గాజుల రాజేష్, మామిడాల సతీష్, క్యాతం రవీందర్, వేముల సాయి, ఆడెపు సాగర్, కోట నరేష్, వంగ ఐలయ్య క్యాతం లక్ష్మీనారాయణ, సర్వ వంశీ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల ప్రొటెక్షన్ కోసం పోక్సో యాక్ట్ సర్టిఫికెట్ పొందిన మాస్టర్ గా గుర్తింపు



# మ్యాన్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్.. గడదాసు మణికంఠ





గడ్డం కేశవమూర్తి

- మార్షల్ ఆర్ట్స్ లో ప్రపంచ స్థాయి గుర్తింపు
- గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో చోటు
- మణి మార్షల్ ఆర్ట్స్ పేరిట అకాడమీ స్థాపన
- వేల మంది విద్యార్థులకు శిక్షణ
- వరించిన రికార్డులు.. అవార్డులు

ప్రతి ఒక్కరూ కళలు కంటారు.. కానీ, కొందరు మాత్రమే వాటిని సాకారం చేసుకుంటారు. అలాంటి అరుదైన వ్యక్తుల జాబితాలో ఒకరిగా నిలుస్తారు ఓరుగల్లు ముద్దుబిడ్డ గడదాసు మణికంఠ. చిన్నతనంలో సినిమాలలో ఫైట్స్, పోరాటాలను చూసి మార్షల్ ఆర్ట్స్ పై ఆసక్తి పెంచుకున్నఅతడు అంచెలంచెలుగా జిల్లా, రాష్ట్ర, జాతీయ, ప్రపంచ స్థాయి పోటీలలో గెలుపొంది ఉన్నత స్థానానికి ఎదిగి తన ప్రత్యేకతను చాటుకున్నారు. తాను నేర్చుకున్న విద్యను పదిమందికి పంచాలనే గొప్ప సంకల్పంతో ఒక అకాడమీని సైతం నెలకొల్పి వేల మంది విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ అందిస్తున్నారు.

మార్షల్ ఆర్ట్స్ లోని అన్ని విద్యలను అవపోషాన పట్టి తనకు తానే సాటి అని నిరూపించుకున్నారు. యువకుడే అయినప్పటికీ ఉన్నతమైన ఆలోచనతో ఉత్తమ సమాజ నిర్మాణంలో తన వంతు బాధ్యతను గుర్తెరిగి గడదాసు మణికంఠ రాకెట్ లా దూసుకెళుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

### కుటుంబ నేపథ్యం.. విద్యాభ్యాసం..

వరంగల్ నగరంలోని కొత్తవాడకు చెందిన గడదాసు ఆంజనేయులు–ఉమారాణి దంపతులకు జులై 1, 1992లో మొదటి సంతానంగా గడదాసు మణికంఠ జన్మించారు. ఇతడికి ఒక సోదరి శబరిమల–బావ హరికృష్ణ ఉన్నారు. బావ హరికృష్ణ ఒక ఫార్మా కంపెనీ అధినేత కాగా, తండ్రి డీసీఎం మెకానిక్ గా పనిచేస్తున్నారు. తల్లి ఉమారాణి గృహిణి. గడదాసు మణికంఠ విద్యాభ్యాసం వరంగల్ నగరంలోని కొనసాగింది. శివనగర్ లోని వందన హైస్కూల్లో పదవ తరగతి వరకు చదివారు. ఎస్ఆర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. మాస్టర్ జి డిగ్రీ కళా కళాశాలలో డిగ్రీ చదివారు.

### మార్షల్ ఆర్ట్స్ పట్ల ఆసక్తి..

వందన హైస్కూల్ లో కరాటే మాస్టర్ అశోక్ సారథ్యంలో 2005లో మార్షల్ ఆర్ట్స్ పై గడదాసు మణికంఠకు మొదటగా ఆసక్తి కలిగింది. స్కూల్లో శిక్షణ తీసుకుంటున్న సమయంలో మణికంఠ చురుకుతనాన్ని గుర్తించిన మాస్టర్ అశోక్, స్కూల్ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్–విజయలక్ష్మి, స్నేహితులు, తల్లిదండ్రులు ప్రోత్సహించడంతో మార్షల్ ఆర్ట్స్ లో మరింతగా రాటు దేలాడు. విద్యార్థి దశలోనే జిల్లా, రాష్ట్ర, జాతీయ పోటీల వరకు వెళ్లి పలు పతకాలు సాధించాడు. 2007లో ప్రతిష్టాత్మక బ్లాక్ బెల్ట్ పొందాడు. 2009లో సొంతంగా స్కూల్ విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణను ఇవ్వడం ప్రారంభించాడు.

### మణికంఠ మార్క్...

కరాటే కాకుండా మార్షల్ ఆర్ట్స్ లో ఉన్న వివిధ విభాగాల్లో గడదాసు మణికంఠ గొప్ప నైపుణ్యాన్ని సాధించారు. తైక్వాండో, జూడో, జూజిస్తూ, బాక్సింగ్, కిక్ బాక్సింగ్, ఎంఎంఏతో పాటు వాస్తవిక ఆత్మరక్షణ, కర్ర సాము, కత్తి సాము, నాన్ చాక్ లతో పాటు మరిన్ని మార్షల్ ఆర్ట్స్ విద్యలలో గొప్ప నైపుణ్యం సాధించారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలోనే కాకుండా ప్రపంచ స్థాయి పోటీలలో రాణించాలనే పట్టుదలతో 2022లో ఇటలీ దేశంలో జరిగిన ఎఫ్ఎస్ కేఏ ప్రపంచ స్థాయి కరాటే పోటీలలో పాల్గొని దేశానికి కాంస్య పతకం సాధించారు. దక్షిణ భారతదేశం నుంచి ఈ ఘనత సాధించిన ఒకే ఒక్కడిగా గడదాసు మణికంఠ నిలవడం అరుదైన విషయం. అలాగే 2023లో కజకిస్తాన్ దేశంలో జరిగిన ఎఫ్ఎస్ కేఏ వరల్డ్ ఛాంపియన్ షిప్ లో సైతం పాల్గొని బంగారు, కాంస్య పతకాలను దేశానికి అందించి మరో రికార్డు నెలకొల్పారు. వీటితో పాటు బెంగళూరు, గోవా, ముంబై, ఢిల్లీ, చెన్నై, కొలకత్తా, ఉత్తరాఖండ్, నేపాల్, దుబాయ్, అబిదాబీ, స్విట్జర్లాండ్ దేశాలలో పలు జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రదర్శనలు ఇవ్వడమే కాక పలు పతకాలను సొంతం చేసుకున్నారు. ఈ పతకాలతో పాటు గ్లోబల్ వరల్డ్ రికార్డ్ సంస్థ ద్వారా జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు పొందారు. అనేక గ్రాండ్ ఛాంపియన్ షిప్ లను గెలుపొంది సినీనటుడు, మార్షల్ ఆర్ట్స్ లో మంచి పేరున్న సుమన్, రాష్ట్ర మంత్రులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ,మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, వరంగల్ ఎంపీ కడియం కావ్య, మాజీ ఎంపీ పసునూటి దయాకర్, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, గంటా రవికుమార్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు తదితర ప్రముఖుల నుంచి మన్ననలు అందుకున్నారు.

### రికార్డులు.. అవార్డులు...

చెన్నైలో జరిగిన లార్జెస్ట్ కరాటే లెస్సన్స్ పోటీలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో చోటు సంపాదించుకున్నారు. మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ నుంచి గడదాసు మణికంఠ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డును అందుకున్నారు. ఆయన తన ప్రతిభతో 2022లో జాతీయ, 2024లో అంతర్జాతీయ బ్రూస్ లీ మార్షల్ ఆర్ట్స్ అవార్డులను సొంతం చేసుకున్నారు. 2023లో సోషల్లీ పాయింట్ ఫౌండేషన్ నుంచి మార్షల్ ఆర్ట్స్ లో ప్రౌడ్ ఆఫ్ ఇండియా అవార్డు తీసుకున్నారు. బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ ద్వారా 2023లో బెస్ట్ మార్షల్ ఆర్ట్స్ టీచర్ అవార్డు పొందారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో సైతం చోటు సంపాదించుకున్నారు. స్పోర్ట్ ఇంటర్నేషనల్ యూనిట్ సర్వీస్ వారు మార్షల్ ఆర్ట్స్ లో రాణిస్తున్న మణికంఠకు బెస్ట్ కోచ్ అవార్డుతో పాటు వారి సంస్థలో అనుసంధానం చేసుకోవడం విశేషం. వీటితో పాటు మణికంఠ సేవలను గుర్తించిన పలు సంస్థలు అవార్డులను అందజేసి ఘనంగా సత్కరించారు.

### తన పేరుతో అకాడమీ స్థాపన..

మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడమే కాకుండా తనకు వచ్చిన విద్యను అందరికీ పంచాలనే గొప్ప సంకల్పంతో గడదాసు మణికంఠ మణి మార్షల్ ఆర్ట్స్ అండ్ ఫిట్ నెస్ అకాడమీ నెలకొల్పారు. ఈ అకాడమీ ద్వారా నగరంలోని ప్రముఖ విద్యా సంస్థలైన గోల్డెన ఓక్ స్కూల్, న్యూ రైసింగ్ సన్ హై స్కూల్, సెయింట్ జోసెఫ్ హై స్కూల్, కౌటిల్య స్కూల్ వికాస్ నగర్, లిటిల్ మాస్టర్ హై స్కూల్ లోని విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ అందిస్తున్నారు. విద్యార్థులకు కేవలం మార్షల్ ఆర్ట్స్ నే కాకుండా క్రమశిక్షణ, పట్టుదల, శారీరక దృఢత్వం, మానసిక స్థిరత్వం లాంటి అంశాలపైన కూడా ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. వీటితో పాటు యువతీ యువకులను సెల్ ఫోన్, డ్రగ్స్, మాదక ద్రవ్యాల వ్యసనాల బారి నుంచి దూరం చేసేందుకు ప్రత్యేక చొరవ చూపుతూ వారికి ఉచితంగా మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ అందిస్తూ ఉత్తమ సమాజ నిర్మాణానికి పాటుపడుతున్నారు. మార్షల్ ఆర్ట్స్ ను దగ్గర చేసేందుకు వేసవి, శీతాకాలాలలో ప్రత్యేక మార్షల్ ఆర్ట్స్ శిక్షణ శిబిరాలను నిర్వహిస్తూ నగర ప్రజలందరికీ మార్షల్ ఆర్ట్స్ తో పాటు నాన్ చాక్, కత్తి సాము, కర్ర సాము మరికొన్ని ఆయుధ శిక్షణలను అందిస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. కేవలం విద్యార్థులకు శిక్షణ ఇవ్వడమే కాకుండా వారి ప్రతిభను గుర్తించి జిల్లా, రాష్ట్ర, జాతీయ, ప్రపంచ స్థాయి పోటీలలో పాల్గొనేలా తీర్చిదిద్దుతూ ప్రోత్సహిస్తున్నారు. దేశానికి తన విద్యార్థులు కూడా కీర్తి ప్రతిష్టలు తీసుకు రావాలనే ఉక్కు సంకల్పం, అంకురిత దీక్షతో ముందుకు సాగుతున్నారు.

### పేద విద్యార్థులకు ఉచిత శిక్షణ ..

మార్షల్ ఆర్ట్స్ పై ఆసక్తి ఉన్న నిరుపేద విద్యార్థులను, అలాగే ప్రతిభ గల విద్యార్థులను గుర్తించి వారికి మార్షల్ ఆర్ట్స్ లో ఉచితంగా శిక్షణ అందిస్తున్నారు. శిక్షణతో ఇవ్వడంతో పాటు జిల్లా, రాష్ట్ర, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నారు. వరంగల్ నగరంలో దాదాపు 2000 మంది విద్యార్థులను మార్షల్ ఆర్ట్స్ లో సుశిక్షితులుగా తీర్చిదిద్దడం విశేషం. వీరిలో కొందరు పలు పోటీలలో పాల్గొని పతకాలు కూడా సాధించారు. అయితే ఇతర రాష్ట్రాలు, దేశాల్లో జరిగే వివిధ ఛాంపియన్ షిప్ లలో పాల్గొనేందుకు విద్యార్థులు తీసుకెళ్లడం చాలా ఖర్చుతో కూడుకున్న పని. కాబట్టి కొంతమంది వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, వివిధ కంపెనీలు, సంస్థలు ముందుకు వచ్చి స్పాన్సర్లుగా వ్యవహరిస్తే మరింత మంది విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించేలా తీర్చిదిద్దుతానని గడదాసు మణికంఠ చెబుతున్నారు.




















WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
సోమవారం, ఏప్రిల్ 14, 2025

# సమసమాజ స్వాప్నికుడు బీఆర్ అంబేద్కర్

- రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు
- మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** సమసమాజ స్వాప్నికుడు, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను సోమవారం జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వరంగల్ పట్టణంలోని కాశిబుగ్గ జంక్షన్ వద్ద రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేలతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడతూ సమానత్వానికి శిల్పి, రాజ్యాంగానికి నేత, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ఆయన ఆలోచనలు, ఉద్యమాలు ఇప్పటికీ మార్గదర్శకమేనని అన్నారు. ఆయన ఆలోచనల నుంచి ప్రేరణ పొందిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక చారిత్రాత్మక నిర్ణయాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వెల్లడించారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ భారతీయ సమాజానికి అంబేద్కర్ సూచించిన మార్గం ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందన్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియాడారు. దేశానికి ఆయన అందిస్తున్న సేవలు నిరుపమానమన్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వివిధ డివిజన్ ల కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాలకు చెందిన జిల్లా ఉన్నతాధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ జంక్షన్ లో..

హనుమకొండలోని అంబేద్కర్ జంక్షన్ లో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ రాజయ్య, వరంగల్ (పశ్చిమ) ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పరకాల ఎమ్మెల్యేల రేవూరి ప్రకాశ్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యలతో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఖాజీపేట దర్గా పీఠాధిపతి కుస్రు పాషా, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, కుల సంఘాల నాయకులు అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.







### కరీమాబాద్ లో..

కరీమాబాద్ అంబేద్కర్ భవన్ వద్ద మహనీయుల విగ్రహాలకు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ భవన్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ సీఎస్ఆర్ గార్డెన్, హనుమకొండ సర్కిల్ మీదుగా మున్సిపల్ కార్పొరేషన్ కు చేరుకుంది. అనంతరం నిర్వహించిన కార్యక్రమానికి కరీంనగర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జక్కుల రాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మల అంబేద్కర్, భావన కమిటీ అధ్యక్షులు నీల మల్లేశం, మహిళా నాయకురాలు తరాల రాజమణి, పెద్దమనుషులు కడారి కుమార్, నీలం స్వామి, బొమ్మల గౌతం, తరాల సారయ్య, ఒగ్గుల నరేందర్, నీలం రాజు, కారం శెట్టి శంకర్, మహిళా నాయకులూ ఎరుకుల కళావతి కడారి మనోహర, సురేష్, సిద్ధార్థ, వినోద్, రవితేజ, సుమారు 100 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

### బల్దియా ప్రధాన కార్యాలయంలో..

బల్దియా జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో గ్రేటర్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ముఖ్య అతిథిగా హాజరై పూల మాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి తీర్మానించినందుకు వారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. పార్లమెంటులో కూడా ఈ బిల్లుకు ఆమోద ముద్ర వేసేలా చూడాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల అందరికోసం బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలు అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు బోట్ల రమేష్, కోశాధికారి స్వర్జన్ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారపు భాస్కర్, ప్రధాన కార్యదర్శి బాలు నాయక్, బోట్ల బిక్షపతితో పాటు అదనపు కమిషనర్ జోనా, సెక్రటరీ అలివేలు, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, హెచ్ఓ రమేష్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, జేఏఓ సరిత, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



### బక్క దానయ్య ఆధ్వర్యంలో..

అంబేద్కర్ జయంతి సందర్భంగా మన కంపెనీ కార్యదర్శి, ఏడీఈ బక్క దానయ్య, కంపెనీ ఉపాధ్యక్షులు, ఎల్ఐ రౌతు రమేష్ కుమార్ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఆర్గనైజర్ తౌర్య, హనుమకొండ సర్కిల్ అధ్యక్షులు ఎస్.కుమార స్వామి, సర్కిల్ ఉపాధ్యక్షులు ఆర్.చలపతి ఆర్టిసన్, సర్కిల్ కార్యదర్శి వి.కృష్ణ, ఎం.ఉపేందర్, సీహెచ్. విజయ్ కుమార్, వి.రవి, రాజు, ప్రవీణ్, పున్నమ్ చందర్, శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



### అంబేద్కర్ కి వినతి..

వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టుల చిరకాల ఆశ నెరవేర్చాలని, డబుల్ బెడ్ రూం కల సాకారం కావాలని కోరుతూ సోమవారం పలువురు తూర్పు జర్నలిస్టులు బల్దియా కార్యాలయంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. మూడు దశాబ్దాల కల నెరవర్చేలా బుద్ధి ప్రసాధించాలని కోరారు.




### 23వ డివిజన్ లో..

నగరంలోని 23వ డివజన్ కొత్తవాడలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డ్ గ్రహీత దామెర రాజ్ కమల్ తోపాటు స్థానిక కాంగ్రెస్ నాయకుడు చిప్ప వెంకటేశ్వర్లు నేత ముఖ్య అతిథులుగా పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దామెర సర్వేశ్, మహిళా అధ్యక్షురాలు గోండా రజిత, శీను, కొక్కుల సతీష్, అంజద్, దామోదర్, డాక్టర్ పొన్నాల రాజేందర్, రాజ్ మనోజ్, ప్రణయ్, బొల్లు సతీష్, నంబి మురళి, ప్రభాకర్ ప్రిన్స్ కమల్, హమీద్, వరప్రసాద్, సునీల్, కింగ్ వివేక్, సూరజ్, హైదర్, వెంకన్న, రమేష్ మూస గౌస్ సురేష్, ప్రమోద్, అఖిల్, మొగిలి, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# గట్లకానిపర్తి పాఠశాలలో.. సిల్వర్ జూబ్లీ వేడుకలు




**వరంగల్ వాయిస్, శాయంపేట :** హనుమకొండ జిల్లా శాయంపేట మండలం గట్లకానిపర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాల 1999-2000 సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పదో తరగతి పూర్తి చేసి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను అంగరంగ వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా అప్పటి గురువులతో కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. తమతో పాటు 10 వ తరగతి వరకు చదువుకుని అమరులైనటువంటి విద్యార్థులు, ఉపాధ్యాయుల చిత్ర పటాలను వేదిక ముందు ఏర్పాటు చేసుకుని పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గట్లకానిపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన చారిత్రాత్మకమైన రోజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పి.మల్లారెడ్డి, బి.సాంబ రెడ్డి, సాయన్న, సాంబయ్య, ధర్మారావు, సురేందర్, షేక్ హాజీ, రాణి, ప్రతాప్, అశోక్, కుమారస్వామి, విద్యార్థులు బొమ్మకంటి రాజేందర్, నాగరాజు, కక్కెర్ల భరత్ గౌడ్, తంగళ్ళపెల్లి సంతోష్, పెద్దపెల్లి సురేందర్, సంపత్, కుసుమ మురళి, రాంబాబు, సముద్రాల రాజ్ కుమార్, సుమన్, తిరుపతి, భూపాల్ ,యాదగిరి, లింగమూర్తి, శ్రీలత, శ్రీదేవి, నీలిమ, స్వప్న, సంధ్య, సుకన్య, అరుణ, పుష్ప, రమాదేవి పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE. EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com